క్లుప్తంగా

అందుబాటులో ఆక్సిజన్ కాన్సంట్రేటర్



ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌తో రోటరీ క్లబ్ సభ్యులు

చిట్యాల: ఐబీఎస్ సంస్థ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను రోగులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల రోటరీ క్లబ్ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు యాదవ్ కోరారు. ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను శుక్రవారం నుంచి చిట్యాల పట్టణ ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. అవసరమైనవారు 9885604504 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు మందడి జనార్దన్‌రెడ్డి, కోశాధికారి ఎడ్ల శ్రీశైలం, సహాయ కార్యదర్శులు జంగిలి సైదులు, కంబాలపల్లి సత్యనారాయణ, గాలి యాదగిరి, రాజు, నల్ల మహేష్ పాల్గొన్నారు.

బెంచీలు బహూకరణ



అక్షయరెడ్డిని అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామానికి చెందిన పజ్జూరి గంగాభవన్‌రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. అతడి కుమారుడు అక్షయరెడ్డి హైదరాబాద్‌లో ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అక్షయరెడ్డి పాఠశాలలో తన ప్రాజెక్టులో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి రీసైక్లింగ్ పద్ధతి ద్వారా 10 బెంచీలు, 20 కుర్చీలను తయారు చేశాడు. వాటిని శుక్రవారం శాపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు అందజేశారు. అక్షయరెడ్డిని గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వరం సురేష్ తదితరులు అభినందించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న నాగార్జున

నల్లగొండ టౌన్ : నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ మంజులను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకుడు బకరం శ్రీనివాస్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అట్రాసిటీ కేసు పెట్టడంతోపాటు మృతురాలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం, ఒకరికి ఉద్యోగం, మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొండేటి మురళి, శ్రీను, సహదేవ, కిరణ్, సతీష్, నాగార్జున, బ్రహ్మచారి, యాదయ్య, లింగయ్య, రవి, సైదులు, నవీన్, వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

సంస్థాన్ నారాయణపురం: గ్రామ అభివృద్ధి కృషి చేస్తున్నానని సర్పంచ్ దోటి మంజుల అన్నారు. మండలంలోని చిల్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఉప సర్పంచ్ లింగపల్లి రవీందర్, దుబ్బాక అనిత, అనిల్, సత్తమ్మ, నర్సింహ, మంగమ్మ, రాజు, ఇందిరమ్మ, గఫూర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కరువుభత్యం ఒకేసారి విడుదల చేయాలి



మాట్లాడుతున్న తాడిశెట్టి నరసింహ

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు రావాల్సిన కరువు భత్యం 10.72శాతం ఒకేసారి విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాడిశెట్టి నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం దేవరకొండలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెల్త్ కార్డుపై అన్ని రకాల వ్యాధులకు కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా అందజేయాలని కోరారు. అంతకుముందు దేవరకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన నేనావత్ బాలునాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పంగనూరి లింగయ్య, గంగిడి దామోదర్‌రెడ్డి, ఆకులపల్లి ఐజాక్, శాంతకుమారి, ఎండీ.యూసుఫ్ షరీఫ్, సత్యమూర్తి పాల్గొన్నారు.

రైతులకు కన్నీరు మిగిల్చిన వర్షం!

- పంట చేతికందే దశలో తుపాను
- వరి, పత్తి చేలకు తీవ్ర నష్టం
- పరిహారం అందించాలంటూ వేడుకోలు



రాంరెడ్డిపల్లిలో నేలకొరిగిన వరి చేను



మర్రిగూడలో చేనుపైన తడిసిన పత్తి

మర్రిగూడ : ఆరుగాలం కష్టించి ఎండనక, వాననక సాగు చేసిన పంట చేతికందే దశలో అకాల వర్షాల కారణంగా దెబ్బతింటుండడంతో రైతన్నలు ఆందోళన చెందాల్సిన దుస్థితి నెలకొంది. మర్రిగూడ మండల వ్యాప్తంగా 16002 మంది రైతులు ఈ ఏడాది పత్తి 29,172 ఎకరాల్లో, వరి 5113 ఎకరాల్లో సాగు చేశారు. పత్తి తీత చివరి దశలో ఉన్నప్పటికీ వర్షం కారణంగా తడిసి ముద్దయి నలుపుగా మారుతోంది. పంట కోసే దశలో వర్షం కురవడంతో వరిచేలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. పలుచోట్ల వరి గింజలు రాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరికోత మిషన్లు సరిపోను అందుబాటులో లేకపోవడం, పొలం కూడా తడిగా ఉండడంతో చేసేదేమిలేక రోజుల తరబడి ఎదురు చూడక తప్పడం లేదు. మళ్లీ వర్షం కురిస్తే కొద్దిపాటి పంట కూడా చేయిదాటి పోతుందని రైతులు దిగాలు చెందుతున్నారు.

కొనుగోలు కేంద్రాలకు చేరిన కొంత ధాన్యం

మర్రిగూడతోపాటు మండలంలోని యరగండ్లపల్లి, శివన్నగూడ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేటి వరకు మర్రిగూడలో 14 మంది రైతుల నుంచి 906 క్వింటాళ్ల ధాన్యం, యరగండ్లపల్లిలో 33 మంది రైతుల నుంచి 1513 క్వింటాళ్ల ధాన్యం, శివన్నగూడలో 41 మంది రైతుల నుంచి 1725 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు చేరింది. ఇంకా కోతలు దశలో అనేక మంది రైతుల పొలాలు ఉన్నాయి. ప్రతి ఏటా అతివృష్టి లేదా అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని, పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని పలువురు రైతులు కోరుతున్నారు.

వరి చేను పూర్తిగా నేలకొరిగింది



వరి కోద్దామనుకుంటే మోస్తరు వర్షం కురవడంతో భూమిలోని తేమ తగ్గలేదు. వర్షానికి 30 గుంటల వరి చేను పూర్తిగా నేలకొరిగింది. వరికోత మిషన్ వచ్చినప్పటికీ పొలం దిగబడుతుండడంతో వరి కోయలేకపోయాం. వడ్లు నేల రాలాయి. గడ్డి కూడా నష్టపోవాల్సి వచ్చింది.

– అబ్బనగోని కృష్ణయ్య, రైతు, రాంరెడ్డిపల్లి

పత్తిని ఆరబెట్టుకోవాల్సి వస్తోంది



చేనుపైన పత్తి ఉండడంతో అది వర్షానికి తడిసి ముద్దయింది. కూలీల ద్వారా పత్తిని తీసి మరలా ఆరబెట్టుకోవాల్సి వస్తోంది. పత్తి తడిసి రంగు మారడంతో మద్దతు ధర కూడా లభించదేమో.

– వర్కాల యాదయ్య, రైతు, సరంపేట

నష్టం వాటిల్లినట్లు మా దృష్టికి రాలేదు



ఇటీవల ముసురు వర్షం కురిసింది. పంటలకు నష్టం వాటిల్లినట్లు మా దృష్టికి రాలేదు. 33 శాతం పంట దెబ్బతింటే నష్టం అంచనా వేయవచ్చు. సంబంధిత ఏఈఓలకు సమాచారం ఇచ్చి పంటలను పరిశీలించాలని చెబుతాం. రైతులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు.

– హేమలత, ఏఓ

అన్ని వర్గాల కృషితో కోమటిరెడ్డి గెలుపు



చెక్కు అందజేస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపులో అన్ని వర్గాల సహకారం, కృషి ఎంతో ఉందని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి గెలుపొంది మంత్రి పదవి చేపట్టడంతో నల్లగొండ పట్టణం, నల్లగొండ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతోపాటు మాల మహానాడు నాయకులు శుక్రవారం కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో గుమ్ముల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్యలను ఘనంగా సన్మానించారు. పూల బొకేలు, అందజేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రి యాదయ్య రజిత, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రేకల భద్రాద్రి, కంచి మధుసూదన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తల్లమల్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యన్నమల్ల అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చింతపల్లి లింగమయ్య, రేఖల సైదులు, యన్నమల్ల ప్రభాకర్, జయశంకర్, గాదరి రవి, గాలి నాగరాజు, తల్లమల్ల జనార్దన్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు బహుమతి అందజేత

నల్లగొండ పట్టణంలోని 12వ వార్డు 51వ బూత్‌లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ రావడంతో ఆ బూత్ కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి శుక్రవారం రూ.25 వేలు బహుమతిగా అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు ఇన్‌చార్జ్ మామిడి కార్తిక్, పెరిక పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



కనగల్ : బొకే అందజేస్తున్న రాంచంద్రారెడ్డి



మర్రిగూడ : పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

కనగల్ : మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి రాంచంద్రారెడ్డి కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కనగల్ సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు హఫీజ్, నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, మాజీ ఎంపీపీ కోయగూర అంజిరెడ్డి, గానుంతల భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కేవీఆర్ సోషల్ మీడియ మండలాధ్యక్షుడు పోలె విజయ్‌కుమార్ తదితరులున్నారు.

మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మర్రిగూడ : జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల నాయకులు హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, దామెరభీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పనుల పరిశీలన



డ్రైయినేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని మూడు, పన్నెండో వార్డుల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్, ఓపెన్ డ్రైయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, జిట్ట చంద్రకాంత్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, శీలా రాజయ్య, ఘంటా శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మిడాల నర్సిరెడ్డి, ఎడ్ల సతీష్, జడల ఎల్లయ్య, గాలి యాదగిరి, నూనె శ్రీను, సామ రామకృష్ణారెడ్డి, రెముడాల యాదయ్య, కేమ విష్ణు పాల్గొన్నారు.

నూతన భవనంలోకి సంఘమిత్ర బ్యాంకు



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న డీసీఓ కిరణ్‌కుమార్

నల్లగొండ టౌన్ : పట్టణంలోని ప్రకాశం బజార్‌లో గల నూతన భవనంలోకి శుక్రవారం సంఘమిత్ర బ్యాంకును మార్చారు. బ్యాంకును జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ సంగం రామకృష్ణ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఖాతాదారుల సేవే లక్ష్యంగా పనిచేస్తూ ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తున్నామన్నారు. బ్యాంకు ప్రతి ఏటా లాభాల బాటలో ముందుకు సాగుతోందన్నారు. మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక హంగులతో బ్యాంకును నూతన భవనంలోకి మార్చినట్లు తెలిపారు. బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు శివకుమార్, విజయ్‌కుమార్, బ్యాంకు వైస్ చైర్మన్ పల్లాటి శైలజ, డైరెక్టర్లు పి.చక్రపాణి, పి.చండికేశ్వర్, జి.వెంకటేశ్వర్లు, ఎ.లక్ష్మయ్య, వై.శ్రీనివాస్‌రావు, మహ్మద్ షరీఫ్, సీఈఓ ఎండీ.నజీరుద్దీన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఎంవీఎన్‌కు నివాళులర్పిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నల్లగొండ టౌన్ : మల్లు వెంకటనర్సింహారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు కార్యనిర్వాహణ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సత్యవతి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంవీఎన్ 19వ వర్ధంతి సందర్భంగా సత్యవతి ఆస్పత్రిలో ఉచిత మోకాలు చిప్పల శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య సేవలతోపాటు పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. డాక్టర్ అరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇద్దరు పేద వారికి ఉచితంగా మోకాలి చిప్పల శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ మనోహర్, డాక్టర్ చైతన్య, సూరెపల్లి సత్యం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక వస్తువుల ప్రదర్శన



విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు

చిట్యాల: పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో శుక్రవారం లెడ్ కాన్ఫరెన్స్ విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విద్యా, వైజ్ఞానిక, ప్రయోగ వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, చైర్మన్ బండి వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఓ పోలా గోవర్ధన్, స్కూల్ కో ఆర్డినేటర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శివాలయంలో వైభవంగా అయ్యప్పస్వామి పూజ

కేతేపల్లి: మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి పూజను వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎ.యాదగిరి, గుండు వెంకటేశ్వర్లు, బండమీది రవి, మల్లయ్య, అచ్చయ్య, జానయ్య, ఎ.రవి, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

రాచకాల్వలో రైతుల శ్రమదానం



వృథాగా పోతున్న నీటిని అరికడుతున్న రైతులు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే రాచకాల్వ నుంచి నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు సమీపంలో జాలకుంటవాగు వద్ద వృథాగా పోతున్న వరద నీటిని గురుజాల, రామగిరి, శాలిలింగోటం గ్రామాలకు చెందిన సుమారు 30 మంది రైతులు శుక్రవారం శ్రమదానం చేసి అరికట్టారు. రామగిరి గ్రామానికి చెందిన చామల వెంకటరమణారెడ్డి, నీటిపారుదలశాఖ ఏఈ రాములు నేతృత్వంలో ఆయా గ్రామాల రైతులు శ్రమదానం చేశారు. శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చేందుకు యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ వద్ద మూసీనదిపై అడ్డంగా ఆనకట్ట నిర్మించడంతోపాటూ హెడ్‌రెగ్యులేటర్‌ను కూడా నిర్మించారు. ఈ హెడ్ రెగ్యులేటర్ నుంచి సుమారు 30 కిలోమీటర్లు రాచకాల్వ నిర్మించారు. ఈ రాచకాల్వకు రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాలకు చెందిన పలు చెరువులు, కుంటలు అనుసంధానమై ఉన్నాయి. రాచకాల్వలో చెత్తచెదారం తొలగింపు దాదాపు పూర్తికావడంతో ప్రస్తుతం మూసీనదిలోకి ప్రవహిస్తున్న వరదనీటిని హెడ్‌రెగ్యులేటర్ ద్వారా శాలిగౌరారం ప్రాజెక్టులోకి మళ్లించారు. ఈనేపథ్యంలో జాలకుంటవాగు వద్ద ధ్వంసమైన షట్టర్ల ద్వారా వృథాగా పోతున్న వరద నీటిని ఇసుక బస్తాలు అడ్డుగా వేసి వరద నీరు వచ్చేలా పాటుపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతులు ననుబోతు అంజయ్య, మొగుళ్ళ శ్రీను, ఆకుల యాదయ్య, మాద నర్సింహ, దీటి కుమార్, వేముల నాగరాజు, బొడ్డు గణేశ్, నిమ్మల రవి, లోడె సర్వయ్య, కప్పల శంకర్‌లతోపాటూ మరో 20 మంది పాల్గొన్నారు.

గోల్డెన్ ఐకాన్ అవార్డుకు హన్యానాయక్ ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని దుబ్బతండాకు చెందిన ఫెయిత్ బంజారా అనాథ ఆశ్రమ నిర్వాహకుడు హన్యానాయక్‌ను న్యూఢిల్లీకి ఎకనామికల్ గ్రోత్ ఫౌండేషన్ గోల్డెన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసింది. హన్యానాయక్ చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రతిని రిజిస్టర్ పోస్ట్ ద్వారా హన్యానాయక్‌కు పంపించారు. అవార్డుతో పాటు నోబుల్ సిటిజన్ గోల్డ్ మెడల్‌ను కూడా బహూకరించనున్నారు.

ద్వాదశ శ్రీలక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞం



మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్ : కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారికి మహాయజ్ఞం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణార్థం సంవత్సరంపాటు ప్రతి ఏకాదశి రోజున స్వామివారికి యజ్ఞాలు నిర్వహించడం ఈ ఆలయం ప్రత్యేకత. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య యాగ క్రతువు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనారాయణస్వామి, మహాలక్ష్మి, కనక దుర్గాదేవి, శ్రీ చక్ర శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామడుగు శిరీష, కొత్త శోభ, బండారు నాగమ్మ, మణెమ్మ, మంగమ్మ, జెల్లా ఇందిరమ్మ, దోరెపల్లి పద్మ, సైదులు, బండారు అరుణ్‌గుప్త పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు న్యాయం

చౌటుప్పల్ : నియంతపాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని.. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిపాలనతో విసిగిన ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారన్నారు. మంత్రులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల నాయకత్వంలో ఉమ్మడి జిల్లా వేగంగా అభివృద్ధి జరుగుతందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోశిక రవీందర్, తడక అమర్, ఎండీ.అబ్దుల్‌రహీం, పబ్బు శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

‘ పడి పూజ’ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాలధారులు

మర్రిగూడ : ఈ నెల 23న మండల కేంద్రంలో జరగబోయే శ్రీరామ్ గురుస్వామి 18వ మెట్టు పడిపూజ ఆహ్వాన కరపత్రికను శుక్రవారం మర్రిగూడ గురుస్వాముల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలధారులు చెరుకు శ్రీరాములుగౌడ్, కుక్కల నర్సింహగౌడ్, పాండు, నరేష్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను గుర్తించడం అభినందనీయం

నార్కట్‌పల్లి : తెలంగాణ సాయుధ పోరాట అమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమని తెలంగాణ సాయుధ పోరాట సంఘం అధ్యక్షుడు బొమ్మ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపేందుకు సూర్యాపేట నుంచి హైదరాబాద్‌కు వెళ్తూ నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఆగారు. ఈ సందర్భంగా 1969 సాయుధ తెలంగాణ పోరాటంలో దళ అధ్యక్షుడిగా పనిచేసిన దేవరశెట్టి మధుసూదన్, శారదాంబ దంపతుల చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు. గత ప్రభుత్వం అమరుల కుటుంబాలను గుర్తించలేదని, ప్రస్తుతం సీఎం రేవత్‌రెడ్డి అమరుల త్యాగాలను గుర్తించి నెలకు రూ.25 వేల పెన్షన్, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.25 లక్షలు ఇస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. సీఎం ప్రమాణ స్వీకారం రోజు 250 మంది తెలంగాణ సాయుధ పోరాట యోధుల కుటుంబ సభ్యులను ఆహ్వానించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ పోరాట సభ్యులు దేవత్‌కిషన్ నాయక్, చేను పెద్దయ్య, కొత్త గురవయ్య, మిరియాల మధుసూదన్, నాసిని నరసింహరావు, చామల జగదీశ్, బత్తుల కలమ్మ, బంధు రుద్రమ్మ, బెత్తం భద్రమ్మ, దేవరశెట్టి నారాయణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే ప్రజా భవన్‌గా మార్చడం హర్షణీయం

మర్రిగూడ : ప్రగతి భవన్ పేరును నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చడం హర్షణీయమని బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పగిళ్ల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేయాలన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను తూచా తప్పకుండా ఆచరించి న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్, ఐతగోని సురేష్, పగిళ్ల వెంకటేష్, బేత శంకర్, సిలివేరు వెంకటేష్ తదితరులు ఉన్నారు.